RK అగ్ని న్యూస్
The Power Of Truth
9441533080 - 8309890844
నవంబర్ : 07 మంగళవారం సంపుటి : 27 సంచిక : 247


2లో

# సమస్యల సత్వర పరిష్కారానికే స్పందన

- డయల్ యువర్ కలెక్టర్ స్పందనలో జెసి

# అబద్దాల కోరు చంద్రబాబు

- సామాజిక సాధికారత జగన్ తోనే సాధ్యం
- పురపాలక శాఖ మంత్రి సురేష్





అగ్ని న్యూస్,మార్కాపురం:రాష్ట్రంలో ప్రతిపక్ష నేత చంద్రబాబు నాయుడు అబద్దాల కోరు అని రాష్ట్ర పురపాలక శాఖ మంత్రి డాక్టర్ ఆదిమూలపు సురేష్ అన్నారు.మార్కాపురంలో సోమవారం సాయంత్రం నిర్వహించిన సామాజిక సాధికార బస్సుయాత్ర బహిరంగ సభ లో ఆయన మాట్లాడారు. కోర్టులను కూడా మోసం చేసిన ఘనత చంద్రబాబు కు దక్కుతుంది అని మంత్రి సురేష్ విమర్శించారు. కళ్ళు బాగా లేవని అబద్ధాలు చెప్పి బెయిల్ పై బయటకు వచ్చిన నటుడు అని విమర్శించారు. సాధికారత దిశగా మా ప్రభుత్వం పని చేస్తుంది అని అన్నారు. ముఖ్యమంత్రి జగన్ మోహన్ రెడ్డి తోనే సామాజిక సాధికారత సాధ్యం అవుతుంది అని స్పష్టం చేశారు. వెలుగొండ ప్రాజెక్టు నిర్వాసితులకు డిసెంబర్ లో డబ్బులు ఇస్తామని మరోసారి హామీఇచ్చారు. కార్యక్రమానికి మార్కాపురం ఎమ్మెల్యే కేపీ నాగార్జున రెడ్డి అధ్యక్షత వహించారు 2లో

## వచ్చే ఎన్నికల్లో మరోసారి

# కెపి నాగార్జున రెడ్డి ని గెలిపించండి

- కో ఆర్డినేటర్ విజయసాయిరెడ్డి



అగ్ని న్యూస్,మార్కాపురం: వచ్చే ఎన్నికల్లో మరోసారి ఎమ్మెల్యేగా కెపి నాగార్జున రెడ్డిని గెలిపించాలని వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ రీజనల్ కో-ఆర్డినేటర్ విజయసాయి రెడ్డి, పార్టీ నాయకులకు, కార్యకర్తలకు పిలుపునిచ్చారు. సోమవారం సామాజిక సాధికార బస్సు యాత్ర కార్యక్రమంలో భాగంగా జార్జి ఫార్మసీ కళాశాల నిర్వహించిన ప్రముఖుల సమావేశంలో విజయ సాయి రెడ్డి మాట్లాడారు. ఈ సందర్భంగా ఆయన వచ్చే ఎన్నికల్లో కేపీ నాగార్జునరెడ్డిని మరోసారి గెలిపించాలంటూ చెప్పడంతో సభాప్రాంగణం హర్షద్వానాలతో మారుమోగింది. ఇప్పటివరకు ఎమ్మెల్యే సీటు ఎవరికి ఇస్తారనే తర్జనభర్జన జరుగుతున్న నేపథ్యంలో విజయసాయి రెడ్డి ఏకంగా ఎమ్మెల్యే కేపీ పేరును తెరపైకి 2లో

# ఫిర్యాదుల సత్వర పరిష్కారమే స్పందన లక్ష్యం

- పోలీస్ స్పందనకు 91 ఫిర్యాదులు
- ఎస్పీ మలిక గర్గ్



అగ్ని న్యూస్, ఒంగోలు: ప్రజా ఫిర్యాదుల సత్వర పరిష్కారమే లక్ష్యంగా స్పందన కార్యక్రమం నిర్వహించనున్నట్లు ఎస్పీ మలిక గర్గ్ తెలిపారు.ప్రజల నుండి వచ్చే వివిధ రకాల ఫిర్యాదులను పరిష్కరించేందుకు సోమవారం జిల్లా పోలీస్ కార్యాలయంలో ఎస్పీ పోలీసు స్పందన కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమం ద్వారా జిల్లాలో వివిధ ప్రాంతాల నుండి వచ్చిన ప్రజలు, స్వేచ్ఛాయుత వాతావరణంలో వారి సమస్యలను ధైర్యంగా ఎస్పీ కి విన్నవించుకున్నారు. ఫిర్యాదుదారుల అర్జీలను స్వయంగా స్వీకరించి, వారితో ముఖాముఖీ మాట్లాడి వారి సమస్యల పూర్వాపరాలను అడిగి తెలుసుకున్న ఎస్పీ, వాటిని చట్టపరిధిలో త్వరితగతిన పరిష్కరిస్తామని భరోసా కల్పించారు. ఈ స్పందన కార్యక్రమంలో కుటుంబ కలహాలు, భర్త,అత్తారింటి వేధింపులు, భూ వివాదాలు, జాబ్ మోసాలు, ఇతర సమస్యల గురించి ప్రజలు వినతులను అందజేశారు. స్పందన కార్యక్రమంలో వచ్చిన ఆయా ఫిర్యాదులపై జిల్లా ఎస్పీ సంబందిత పోలీస్ స్టేషన్ అధికారులతో ఫోన్ లో మాట్లాడి వెంటనే చట్ట ప్రకారం విచారణ జరిపి పిర్యాదు దారులకు త్వరితగతిన న్యాయం అందించేలా చూడాలని ఆదేశించారు. అలాగే స్పందన పిర్యాదులు స్వీకరించినప్పటీ నుండి పూర్తి అయ్యేంతవరకు నిరంతర పర్యవేక్షణ ఉంటుందని, కావున అధికారులందరూ వారు తీసుకుంటున్న చర్యలపై రిప్లైలు డిపిఓకు పంపాలని కూడా 2లో

## సమస్యల సత్వర పరిష్కారానికే స్పందన

అగ్ని న్యూస్, ఒంగోలు: ప్రజల సమస్యలకు సత్వర పరిష్కారమే ధ్యేయంగా పనిచేయాలని జాయింట్ కలెక్టర్ కె.శ్రీనివాసులు అధికారులను ఆదేశించారు. సోమవారం స్థానిక కలెక్టరేట్లోని స్పందన హాలులో "స్పందన", "డయల్ యువర్ కలెక్టర్ " కార్యక్రమంలో ప్రజల నుంచి ఆయన ఫిర్యాదులు, విజ్ఞప్తులను స్వీకరించారు. ఈ సందర్భంగా జాయింట్ కలెక్టర్ మాట్లాడుతూ స్పందన కార్యక్రమంలో సుమారు 217 అర్జీలు వచ్చాయన్నారు. అర్జీలను పరిష్కరించడంలో పారదర్శకత ముఖ్యమన్నారు.ప్రతి ఆర్జీని నిర్దిష్ట వ్యవధిలో కచ్చితంగా పరిష్కరించే విధంగా చర్యలు తీసుకోవాలని ఆయన చెప్పారు. అర్జీదారులను ఒకే సమస్యపై పదే పదే తిప్పుకోవడం మంచి పద్ధతి కాదనీ, పరిష్కరిచలేని అర్జీలను వారికి అర్థమయ్యేలా వివరించాలన్నారు. అర్జీలను పరిష్కరించడంలో నాణ్యతా ప్రమాణాలను పాటించాలని జాయింట్ కలెక్టర్ స్పష్టం చేశారు. పిటిషన్లు రీఓపెన్ కాకుండా చూడాలని ఆయన అన్నారు. స్పందన కార్యక్రమంలో వచ్చిన అర్జీలను పరిష్కరించడంలో నిర్లక్ష్యం వహించిన అధికారులపై కఠిన చర్యలు తీసుకుంటామని ఆయన హెచ్చరించారు.ముందుగా డయల్ యువర్ కలెక్టర్ కార్యక్రమంలో జాయింట్ కలెక్టర్ ప్రజలు ఫోన్లో ప్రస్తావించిన సమస్యల పరిష్కారానికి చర్యలు తీసుకోవాలని జిల్లా, మండల స్థాయి అధికారులను ఆదేశించారు. వీటిపై అప్పటికప్పుడే సంబంధిత అధికారులతో జాయింట్ కలెక్టర్ మాట్లాడారు.కొమరోలు మండలం రెడ్డిచెర్ల గ్రామం నుంచి ఎస్. శ్రీకాంత్ ఫోన్ చేశారు. స్వచ్ఛ భారత్ కార్మికులకు రెండు సంవత్సరాల నుండి జీతాలు రాలేదని, న్యాయం చేయాలని జాయింట్ కలెక్టర్ను కోరారు. దీనిపై ఆయన స్పందిస్తూ ఈ సమస్యను పరిష్కరించాలని సంబంధిత అధికారులను ఆదేశించారు.తర్లుపాడు మండలం పోతలపాడు గ్రామం నుంచి ఆర్.కాశయ్య ఫోన్ చేశారు. జల కళ పథకం క్రింద బోరు వేశారని, దానికి సంబంధించిన సామగ్రి ఇంకా ఇవ్వలేదని, త్వరితగతిన ఇప్పించాలని జాయింట్ కలెక్టర్ను కోరారు ఈ సమస్యను వెంటనే పరిష్కరించాలని సంబంధిత అధికారులను ఆయన ఆదేశించారు. కంభం మండలం తురిమెళ్ల గ్రామం నుంచి సి.హెచ్. పద్మ ఫోన్ చేశారు. సర్వే నెం.1102లో 54 సెట్లు భూమి ఉంటే 48 సెంట్లు మాత్రమే ఆన్లైన్ లో ఎక్కించారని జాయింట్ కలెక్టర్ దృష్టికి తీసుకువచ్చారు. జాయింట్ కలెక్టర్ స్పందిస్తూ ఈ విషయం పై సమగ్ర విచారణ చేసి సమస్యను పరిష్కరించాలని మండల తహశీల్దార్ ను ఆదేశించారు. ఈ కార్యక్రమంలో స్పెషల్ డిప్యూటీ కలెక్టర్లు ఉపదేవి, లోకేశ్వరరావు, వరకుమార్, వివిధ శాఖల జిల్లా అధికారులు పాల్గొన్నారు.

## అబద్దాల కోరు చంద్రబాబు

జిల్లా ఇన్చార్జి మంత్రి మేరుగ నాగార్జున, మంత్రి పార్థసారథి, కర్నూలు ఎమ్మెల్యే హాఫీజ్ ఖాన్ తదితరులు ప్రసంగించారు. కార్యక్రమంలో రీజనల్ కో–ఆర్డినేటర్ విజయసాయి రెడ్డి, మాజీ మంత్రి బాలినేని శ్రీనివాసరెడ్డి, గిద్దలూరు ఎమ్మెల్యే అన్నా రాంబాబు, జెడ్పీ చైర్మన్ బూచేపల్లి వెంకాయమ్మ, జిల్లా అధ్యక్షులు జంకె వెంకటరెడ్డి తదితరులు పాల్గొన్నారు

## వచ్చే ఎన్నికల్లో మరోసారి కెపి నాగార్జున రెడ్డి ని గెలిపించండి

తేవడంతో సీటు ఆశిస్తున్న నాయకులు కంగుతిన్న పరిస్థితి కనిపించింది. మార్కాపురం నుండి ఎమ్మెల్యే కేపీ నాగార్జున తో పాటు సీట్ ని ఆశించే వారిలో మాజీ ఎమ్మెల్యే జంకె వెంకటరెడ్డి, పార్టీ నాయకులు వెన్న హనుమా రెడ్డి, పెద్దిరెడ్డి సూర్య ప్రకాష్ రెడ్డి ఉన్నారు. విజయసాయిరెడ్డి ప్రకటనతో మిగతా వారు మౌనంగా ఉండి పోవాల్సిన పరిస్థితి వచ్చింది. ఇక కె.పి నాగార్జున రెడ్డి అభిమానుల్లో ఉత్సాహం కొట్టొచ్చినట్లు కనిపించింది. 2024 ఏప్రిల్ లో జరిగే ఎన్నికలకు మార్కాపురం నుండి వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ తరఫున కే పి నాగార్జున రెడ్డి రెండోసారి తన భవితవ్యం పరీక్షించుకోనున్నారు.

అగ్ని ఇప్పుడు మీ చేతిలో :

## ఫిర్యాదుల సత్వర పరిష్కారమే స్పందన లక్ష్యం

ఆదేశించారు. ఈ కార్యక్రమంలో ఏ ఎస్ పి అడ్మిన్ కె.నాగేశ్వరరావు, ఏ ఎస్ పి క్రైమ్ ఎస్ వి.శ్రీధర్ రావు, డిస్బ్ డీఎస్పీబి.మరియాదాసు, ఒంగోలు డిఎస్పీ నారాయణస్వామి రెడ్డి, ఒంగోలు ట్రాఫిక్ డిఎస్పీ వి . శ్రీనివాసరావు, ఐసీసీఆర్ ఇన్స్పెక్టర్ దుర్గా ప్రసాద్, ప్యానల్ అడ్వకేట్ బీవీ శివరామకృష్ణ, స్పందన ఎస్సైలు, సిబ్బంది పాల్గొన్నారు.



## జగనన్న పాలనలోనే పేదల జీవితాల్లో వెలుగులు

**- నగర పంచాయతీ చైర్మన్ పాముల**

అగ్ని న్యూస్, గిద్దలూరు:బడుగు, బలహీన వర్గాలు,పేదల జీవితాలు మెరుగుపడేలా ముఖ్య మంత్రి వై.యస్.జగన్ మోహన్ రెడ్డి పాలన కొనసాగిస్తున్నారని నగర పంచాయతీ చైర్మన్ పాముల వెంకట సుబ్బయ్య, వైస్ చైర్మన్ ఆర్.డి. రామకృష్ణ అన్నారు. ప్రజా సంకల్ప పాదయాత్ర ప్రారంభించి ఆరేళ్ళు పూర్తి అయిన సందర్భంగా గిద్దలూరు శాసనసభ్యులు అన్నా రాంబాబు ఆదేశాలమేరకు సోమవారం గిద్దలూరు పట్టణంలోని వైఎస్సార్ సెంటర్ లో దివంగత మహానేత వైఎస్సార్ విగ్రహానికి పలువురు వైసీపీ నాయకులు పూలమాలలు వేసి నివాళులు అర్పించారు.అనంతరం రాచర్ల రోడ్డులోని వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో కేక్ కట్ చేసి సంబరాలు జరుపుకున్నారు. ఈ సందర్భంగా చైర్మన్, వైస్ చైర్మన్, పలువురు వైసీపీ నాయకులు మాట్లాడుతూ ఈ రాష్ట్రంలో పేదల జీవితాలు మెరుగుపడేలా విప్లవాత్మక సంస్కరణలకు శ్రీకారం చుట్టడానికి తోడ్పడినటువంటి పాదయాత్రను ముఖ్య మంత్రి జగనన్న ప్రారంభించి 6 ఏళ్ళు పూర్తయిన సందర్భంగా వారికి శుభాకాంక్షలు తెలుపుతున్నామన్నారు. ప్రజా సంకల్పయాత్రలో అన్ని వర్గాలను పలకరించిన వైఎస్ జగన్మోహన్ రెడ్డి.. ముఖ్యమంత్రి అయ్యాక 'నవరత్నాలతో' పేద, మధ్య తరగతి వర్గాలకు అండగా నిలిచారు. పేదల కన్నీళ్లు తుడిచి సీఎం జగన్ వారి గుండెల్లో నిలిచారు. నాటి పాదయాత్రలో ప్రతి ఒక్కరి సమస్యలు తెలుసుకున్న వైసీపీ ప్రభుత్వం లో వాటిని అమలు చేసి ప్రతి ఒక్కరి జీవితాల్లో వెలుగులు నింపారన్నారు.జగనన్న పరిపాలనలో అన్ని వర్గాలు, కులాలు, ప్రతి ఒక్కరికి మంచి జరిగిందన్నారు నవరత్నాలు పథకాలు కాకుండా పాదయాత్ర లో ప్రజల నుండి తెలుసుకున్న కష్టాలను తెలుసుకొని వాటిని పరిష్కరించారన్నారు. చేసిన మంచి పనులను ప్రజలకు వివరించే విధంగా సామాజిక సాధికార యాత్రలో భాగంగా పలువురు నాయకులు రాష్ట్ర మొత్తం పర్యటిస్తున్నారు. రాబోయే ఎన్నికల్లో ముఖ్య మంత్రి గా జగనన్న, ఎమ్మెల్యేగా అన్నా రాంబాబు గెలుపు తథ్యమని పలువురు పేర్కొన్నారు. ప్రతి ఒక్కరూ వైసీపీ ప్రభుత్వం కు అండగా ఉండాలని కోరుతున్నామన్నారు. ఈ కార్యక్రమం లో గిద్దలూరు నగర పంచాయతీ కౌన్సిలర్లు, కో – ఆప్షన్ సభ్యులు, ఎంపీటీసీ సభ్యులు, సర్పంచ్ లు,గిద్దలూరుపట్టణ, మండలం కన్వీనర్ లు, జెసియస్ ఇంచార్జ్ లు, పలువురు వైసీపీ ప్రజా ప్రతినిధులు, నాయకులు, కార్యకర్తలు, అభిమానులు,సచివాలయ కన్వీనర్లు, గృహ సారదులు పాల్గొన్నారు.

## మాదిగల మహా విశ్వరూప సభను విజయవంతం చేయండి - ఎమ్మార్పీఎస్



అగ్ని న్యూస్,మార్కాపురం: ఎమ్మార్పీఎస్ వ్యవస్థాపక అధ్యక్షులు మహాజననేత మందకృష్ణ మాదిగ పిలుపు మేరకు ఈనెల 11 వ తేదీన (శనివారం) సికింద్రాబాద్ పెరేడ్ గ్రౌండ్లో జరగబోయే మాదిగల విశ్వరూప మహాసభను విజయవంతం చేయాలని ఎమ్మార్పీఎస్ నాయకులు పిలుపునిచ్చారు.కార్యక్రమం ప్రచారంలో భాగంగా మార్కాపురం, పెద్దారవీడు మండలాలకు చెందిన పలు గ్రామాలలో ఎమ్మార్పీఎస్ నాయకులు పర్యటించారు. జమ్మనపల్లి, దరిమడుగు, ఇడుపూరు, పెద్దారవీడు మండలంలోని సుంకేసుల, పుచ్చకాయల పల్లి గ్రామాలలో గ్రామ సమావేశం ఏర్పాటు చేసి వారికి వారి పిల్లల భవిష్యత్తు కార్యాచరణ కోసం జరగబోయే మాదిగల విశ్వరూప మహాసభ గురించి వివరించారు.ఈ సమావేశంలో ప్రకాశం ఇంచార్జ్, ఎమ్మార్పీఎస్ జాతీయఅధ్యక్షుడు డాక్టర్ మున్నంగి నాగరాజు మాదిగ, మాట్లాడుతూ మాదిగల విశ్వరూప మహాసభ మాదిగల భవిష్యత్తుని నిర్ణయించే సభగా జరగబోతుందని ఈ సభను విజయవంతం చేయడం బాధ్యతగా తీసుకోవాలని తెలియజేశారు. ఇదే ఆఖరి పోరాటం అని పిల్లల భవిష్యత్తుకు పునాది వేసుకునే సమయం ఆసన్నమైనదని ప్రతి ఒక్కరు విశ్వరూపం మహాసభను జయప్రదం చేయాలని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో జిల్లా ఎమ్మార్పీఎస్ అధ్యక్షుడు ఆదిములపు ప్రకాష్ మాదిగ, మార్కాపురం, ఎర్రగొండపాలెం నియోజకవర్గంల మహాజన సోషలిస్టు పార్టీ ఇన్చార్జ్ పందిటి కాశీ రావు మాదిగ, మాదిగ జర్నలిస్టు ఫోరం నాయకుడు సురేష్ మాదిగ పాల్గొన్నారు.

## భవిత కేంద్రంలోని పిల్లలకు ఫిజియోథెరపీ



అగ్ని న్యూస్, త్రిపురాంతకం: మండల కేంద్రము త్రిపురాంతకం లోని భవిత కేంద్రం నందు సోమవారం పిల్లలకు ఫిజియోథెరపీ కార్యక్రమం నిర్వహించారు.ఎంఈఓ తులసి మల్లికార్జున నాయక్ కేంద్రాన్ని సందర్శించారు. మండలంలోని వివిధ గ్రామాల నుంచి హాజరైన 12 మంది ప్రత్యేక అవసరాలు గల పిల్లలతో వారు మాట్లాడారు ఈ సందర్భంగా ఫిజియోథెరపీ వైద్యులు వి అంకారావు,వారికివైద్య సేవలు అందించారు. ఇంటి వద్ద క్రమం తప్పకుండా చేయవలసిన పద్ధతులను వారికి తెలియజేశారు.ఈ కార్యక్రమంలో ఐటీఆర్ బాల విజయ, విద్యార్థుల తల్లిదండ్రులు పాల్గొన్నారు.

## తెలుగు భాషపై విద్యార్థులు ప్రావీణ్యం కలిగి ఉండాలి - హెచ్ ఎం జగన్



అగ్ని న్యూస్, తర్లుపాడు: తెలుగు భాషపై విద్యార్థులు ప్రావీణ్యం కలిగి ఉండాలని ప్రధానోపాధ్యాయులు కశ్శెట్టి జగన్ తెలిపారు. మండలంలోని లక్ష్మక్క పల్లె మండల ప్రాథమిక పాఠశాల ప్రధానోపాధ్యాయులు కశ్శెట్టి జగన్ బాబు తెలుగులో నేర్చుకోవడంలో వెనకబడిన పిల్లల కొరకు ప్రత్యేకంగా 52 పేజీలతో కూడిన బుక్కును రూపొందించడం జరిగింది. దీంతో పాఠశాలలోని విద్యార్థులందరికి ఉచితంగా పంపిణీ చేయడంతో పాటు, మండలంలోని ప్రతి ఒక్క స్కూల్ కి ముందుగా ఒక బుక్ ని ఉచితంగా అందజేశారు. అనంతరం అవసరాన్ని బట్టి మిగతా విద్యార్థులకు కూడా అందజేస్తామని తెలిపారు.14 వేల ఖర్చుతో 200 పుస్తకాలను ప్రింటింగ్ చేయించారు. అలాగే వీడియో రూపంలో పాఠాలను చెప్పడం కొరకు 20 వేల రూపాయలు విలువగల డిజిటల్ ప్రొజెక్టర్ను తీసుకువచ్చి పాఠశాలలో మండల విద్యాశాఖ అధికారి దేవరకొండ సుజాత , మండల రెండవ విద్యాశాఖ అధికారి అచ్యుత సుబ్బారావు చేతుల మీదుగా ప్రారంభించడం జరిగింది. ఈ సందర్భంగా విద్యాశాఖ అధికారులు మాట్లాడుతూ నిరంతరం విద్యార్థుల అభ్యున్నతికి పాటుపడుతున్న ప్రధానోపాధ్యాయులు జగన్ బాబుని అభినందించారు. తన సొంత నిధులు వినియోగించి స్కూల్లో ఏసి(35000 రూపాయలు) ,పిఓపి సీలింగ్ (30000), డిజిటల్ ప్రొజెక్టర్(20000) అలాగే బుక్స్ ప్రింటింగ్ (14000) దాదాపు లక్ష రూపాయలు విలువగల వస్తువులు ఏర్పాటు చేసిన సందర్భంగా అధికారులు,గ్రామస్తులు జగన్ ని అభినందించారు.ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు అబ్దుల్ షుకుర్,సీ ఆర్ ఓ పీరారెడ్డిలు పాల్గొన్నారు.

## సైకో పోవాలి సైకిల్ రావాలి - టీడీపీ నాయకులు బాబురావు



అగ్ని న్యూస్, కొనకనమిట్ల: బాబు షూరిటీ – భవిష్యత్తుకు గ్యారెంటీ కార్యక్రమం సోమవారం మండల పార్టీ అధ్యక్షులు బాబురావు ఆధ్వర్యంలో చింతగుంట్ల గ్రామంలో నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రాష్ట్రంలో వైసిపి నాయకులు ఇసుక మాఫియా, మద్యం మాఫియా, సిమెంట్ మాఫియా, మట్టి మాఫియా గా తయారై ప్రజల పాలిట జలగల్ల తయారయ్యారని విమర్శించారు.గతంలో మేము సొంత నిధులతో ట్యాంకర్ల ద్వారా త్రాగు నీటి సరఫరా చేశామని, ఉచిత అంబులెన్స్ లు,గర్భిణీ సోదరీ మణులకు సీమంతాలు, అక్క చెల్లెలకు చీరలు పంపిణీ చేశామని, ఈ వైసీపీ నాయకులు సొంత నిధులు ఒక్క రూపాయి అయినా ప్రజలకోసం ఖర్చు పెట్టారా అని ప్రశ్నించారు.ఏ ముఖం పెట్టుకొని ప్రజల్లో ఓట్లు అడుగుతారని మండిపడ్డారు. 2024 సార్వత్రిక ఎన్నికల్లో కందుల నారాయణరెడ్డి ని ఎమ్మెల్యేగా గెలిపించి, ముఖ్యమంత్రిగా చంద్రబాబునాయుడు చేయాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో తెలుగుదేశం పార్టీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

ప్రపంచం ఇప్పుడు మీ చేతిలో :
అగ్ని దిన పత్రికలో మీ ఇష్టమైన వారికి జన్మదిన శుభాకాంక్షలు తెలపండి
కేవలం 499/- మాత్రమే only soft copy

## పేదల సొంత ఇంటి కల నెరవేర్చేది ఉందా లేదా

### - బీజేపీ



అగ్ని న్యూస్, గిద్దలూరు: గత తెలుగుదేశం ప్రభుత్వం లో గిద్దలూరు కృష్ణంసెట్టీ పల్లి మధ్య లో టిడ్కో తెల్ల రేషన్ కార్డు దారులకు సింగిల్ డబల్ గృహాలు, అని మూడు రకాలు గా దాదా పుగా 1500 మందికి గృహాలు అలాట్ చేయడం జరిగిందని కానీ ఈ ప్రభుత్వం వచ్చిన తరువాత 25 శాతం కన్నా తక్కువ నిర్మాణం ఉన్న 100 నుండి 150 గృహాల నిర్మాణం మంజూరు నిలిపివేశారని బీజేపీ నాయకులు విమర్శించారు. వారు కట్టిన డి డి డబ్బులు తిరిగివ్వలేదు కావున వారి డబ్బులు వారికివ్వాలని ,గిద్దలూరు నగర పంచాయతీ పరిది లో వారికి ప్రభుత్వం స్థలం కేటాయించాలి అని గిద్దలూరు పట్టణ బీజేపీ నాయకులు గిద్దలూరు మున్సిపల్ కమిషనర్ కి వినతి పత్రం సమర్పించారు .ఈ కార్యక్రమానికి రాష్ట్ర కిసాన్ మోర్చ్ కార్యవర్గ సభ్యులు పిడతల రమేష్ రెడ్డి,జిల్లా అధికార ప్రతినిధి డాక్టర్ జె వి నారాయణ,జిల్లా కార్య వర్గ సభ్యులు ముప్పూరీ శ్రీనివాసులు,గిద్దలూరు పట్టణ బీజేపీ అధ్యక్షుడు భవనాసి వెంకటరామాంజనేయులు, జిల్లా కిసాన్ మోర్చ ప్రధాన కార్యదర్శి మారుతి ప్రసాద్ పాల్గొన్నారు .

## జగనన్న మహా పాదయాత్రకు ఆరేళ్లు



అగ్ని న్యూస్, త్రిపురాంతకం: జగనన్న మహా పాదయాత్ర చేసి 6సంవత్సరాలు పూర్తి అయిన సందర్భంగా మండల కన్వీనర్ సింగారెడ్డి పోలిరెడ్డి ఆధ్వర్యంలో మండల కేంద్రము త్రిపురాంతకం లో కేక్ కటింగ్ చేశారు. ఈ కార్యక్రమంలో సచివాలయల కన్వీనర్ చల్లా ఎల్లారెడ్డి, సోసైటి ప్రెసిడెంట్దగ్గులు గోపాల్ రెడ్డి ,డీలర్ పాటిబండ్ల సుబ్రహ్మణ్యం, రాజ శేఖర్ రెడ్డి ,గురువరెడ్డి, వెంకటేశ్వర్లు, సత్యం తదితరులు పాల్గొన్నారు.

## బూత్ స్థాయి లో పార్టీ పటిష్టతకు సిద్ధం కావాలి

### - కార్యకర్తలకు బీజేపీ జిల్లా అధ్యక్షుడు పిలుపు



అగ్ని న్యూస్, మార్కాపురం: వచ్చే ఎన్నికల్లో భారతీయ జనతా పార్టీ పటిష్టమైన స్థితికి తీసుకెళ్లేందుకు నాయకులు, కార్యకర్తలు బూత్ స్థాయిలో పార్టీని పటిష్టం చేయాలని బిజెపి జిల్లా అధ్యక్షులు పీవీ శివారెడ్డి పిలుపునిచ్చారు. మార్కాపురం అసెంబ్లీ స్థాయి బీజేపీ సమావేశం ఇన్చార్జి పివి కృష్ణారావు అధ్యక్షతన మార్కాపురం ప్రెస్ క్లబ్ లో సోమవారం నిర్వహించారు.ఈ కార్యక్రమంలో జిల్లా అధ్యక్షులు పివి శివారెడ్డి, జిల్లా ఇన్చార్జి రవిశంకర్, పార్లమెంటు కన్వీనర్ సెగ్గం శ్రీనివాస్, జిల్లా ప్రధాన కార్యదర్శి పిచ్చయ్య, కిసాన్ మోర్చా జిల్లాఅధ్యక్షులు బొంతల కృష్ణ, ఎం చిన్నయ్య, మద్దెల లక్ష్మి, పైడిమర్రి శ్రీనివాసరావు, సైకం శివప్రసాద్ రెడ్డి, పి రామచంద్ర, వాసవి ప్రియ, తదితరులు పాల్గొన్నారు. జిల్లా అధ్యక్షులు మాట్లాడుతూ భారతీయ జనతా పార్టీని బూత్ స్థాయిలో బలోపేతం చేయాలని, ప్రతీ కార్యకర్త సైనికుని వలె పనిచేయాలని కోరారు.రాబోవు అసెంబ్లీ ఎలక్షన్ నాటికి పార్టీని మరింత బలోపేతం చేయాల్సిన బాధ్యత కార్యకర్తలపై ఉందని తెలిపారు.జిల్లా ఇన్చార్జి రవిశంకర్ మాట్లాడుతూ కేంద్ర ప్రభుత్వం రాష్ట్రానికి అన్ని విధాల సహకరిస్తున్నప్పటికీ రాష్ట్ర ప్రభుత్వాలు వారి పేర్లతో స్టిక్కర్లు అంటించుకుని పబ్బం గడుపుకుంటున్నారని, ఈ విషయాన్ని ఆంధ్ర రాష్ట్ర ప్రజలు గమనించి ఆంధ్ర రాష్ట్రంలో కూడా భారతీయ జనతా పార్టీకి అధికారం ఇవ్వాలని ప్రజలను కోరారు.

## అటకెక్కిన ఇంటింటికి రేషన్ పథకం




అగ్ని న్యూస్,గిద్దలూరు: నగర పంచాయతీ పరిధిలోని కొంగల వీడు రోడ్డు సచివాలయ పరిధిలో మరికొన్ని చోట్ల ఇంటింటికి రేషన్ పథకం అటకెక్కింది.ప్రజలు రేషన్ వాహనం దగ్గరకే వచ్చి రేషన్ తీసుకోవాలని ఇంటింటికి రేషన్ అందించే వాహనదారుడు హుకుం జారీ చేస్తున్నాడని స్థానిక ప్రజలు అంటున్నారు. గతంలో పలుమార్లు సంబంధిత అధికారులకు ఫిర్యాదు చేసిన ఫలితం కనిపించలేదని స్థానిక ప్రజలు తెలిపారు. ఇంటింటికి రేషన్ అందించే వాహనదారుడు సంబంధిత అధికారులను లెక్కచేయడం లేదని స్థానిక ప్రజలు విమర్శిస్తున్నారు.గంటల తరబడి రేషన్ వాహనం వద్ద నిలబడి రేషన్ తీసుకోవాల్సిన పరిస్థితి ఏర్పడిందని, సంబంధిత అధికారులు పట్టించుకోని ఇంటింటికి రేషన్ అందించేలా చూడాలని ప్రజలు డిమాండ్ చేస్తున్నారు

## మట్టి ఖర్చులు అందచేసిన ముద్దర్ల




అగ్ని న్యూస్, గిద్దలూరు: గిద్దలూరు నగర పంచాయతీ పరిధిలోని చిన్న మసీదు కాంప్లెక్స్ లో స్టిక్కరింగ్ షాపు నడుపుకుంటున్న సయ్యద్ అబ్దుల్లా ఆదివారం మృతి చెందాడు. విషయం తెలుసుకున్న 9వ వార్డు కౌన్సిలర్ ముద్దర్ల లక్ష్మీ దేవి భర్త, వైఎస్సార్సీపీ నాయకులు ముద్దర్ల శ్రీనివాసులు, సోమవారం అబ్దుల్లా నివాసానికి వెళ్లి కుటుంబ సభ్యులను పరామర్శించారు. కుటుంబ సభ్యులకు వైఎస్ఆర్ భీమా ద్వారా మంజూరైన పదివేల రూపాయలను మట్టి ఖర్చులకు అందచేశారు. ఈ కార్యక్రమంలో వెల్ఫేర్ అసిస్టెంట్ యం. కాశీ రమణ,వాలంటీర్స్, క్లబ్ రోడ్డు సచివాలయ కన్వీనర్ శివ,వైఎస్ఆర్ సీపీ నాయకులు సయ్యద్ అజీమ్ భాషా, బాబు,తది తరులు పాల్గొన్నారు.

## కారును ఢీకొన్న బైకు - భార్య భర్తకు గాయాలు





అగ్ని న్యూస్,తర్లుపాడు: బైకు అదుపుతప్పి కారును ఢీకొని దంపతులకు గాయాలైన సంఘటన తర్లుపాడు -మార్కాపురం రహదారిలో సోమవారం సాయంత్రం చోటు చేసుకుంది. మార్కాపురం మండలం బొందలపాడు గ్రామానికి చెందిన చేబ్రోలు కృపయ్య (58), కాశమ్మ దంపతులు, వైద్య నిమిత్తం మార్కాపురం వెళ్లి తిరిగి స్వగ్రామానికి వస్తున్న క్రమంలో తర్లుపాడు గ్రామాని కి రెండు కిలోమీటర్ల దూరంలో ప్రమాదం చోటు చేసుకుంది. కృపయ్య బైక్ నడుపుతున్న సమయంలో రోడ్ మార్జిన్ గుంతలో దిగి, తిరిగి రోడ్డు ఎక్కుతుండగా ఎక్స్ లెటర్ రైసింగ్ పెరిగి, ఎదురుగా వస్తున్న కారుని ఢీకొనడంజరిగింది. ప్రమాదాన్ని తప్పించబోయి కారు పక్కనే ఉన్న గుంతలోకి దూసుకుపోయింది. అదృష్టవశాత్తు కారులో ప్రయాణిస్తున్న వారికి ఎటువంటి గాయాలు కాలేదు. టివి యస్ బైక్ పై వస్తున్న కృపయ్యకు మాత్రం రెండు కాళ్లు విరుగగా, భార్య కాశమ్మకు స్వల్ప గాయాలయ్యాయి. రోడ్డుపై ప్రయాణిస్తున్న వాహనదారులు 108కు సమాచారం అందించడంతో,దంపతులిరువురిని మార్కాపురం జిల్లా వైద్యశాలకు తరలించారు.



## గౌరవ డాక్టరేట్ కు ఎంపికైన మాగులూరి శ్రీకాంత్

అగ్ని న్యూస్, గిద్దలూరు: చిన్ని ఎడ్యుకేషనల్ అండ్ రూరల్ డెవలప్ మెంట్ సొసైటీ వ్యవస్థాపక అధ్యక్షుడు మాగులూరి శ్రీకాంత్ గౌరవ డాక్టరేట్ కు ఎంపికయ్యారు.ఆయన వాసవి క్లబ్ ఆధ్వర్యంలో చేస్తున్న సేవా కార్యక్రమాలను గుర్తించిన నైజీరియా దేశానికి చెందిన సమారిటన్ థియోలాజికల్ సెమినారీ,మనం ఫౌండేషన్ వారి సహకారంతో హెచ్ ఆర్ ఈ ఆర్చ్ బిషప్ అంబ్ ప్రొఫెసర్ డా.అడే హెరాల్డ్ పిహెచ్ డి వ్యవస్థాపకుడు ఛాన్సలర్ గుడ్ సమారిటన్ థియోలాజికల్ సెమినారీ లిమిటెడ్ వారు ఎంపిక చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ గిద్దలూరు నియోజకవర్గంలో చిన్ని ఎడ్యుకేషనల్ అండ్ రూరల్ డెవలప్ మెంట్ సొసైటీ స్థాపించి చిన్న వయస్సులోనే ప్రభుత్వ పాఠశాలల్లో చదువుతున్న పేద విద్యార్థులకు నోటు పుస్తకాలు, స్టడిమెటిరియల్ పంపిణీ చేయడం, ఇంటర్మీడియట్ విద్యార్థులకు పరీక్ష ఫీజులు సహాయం చేయడం,ఇంజనీరింగ్ చదువు కోసం ఫీజులు సహాయం చేయడం, గిద్దలూరు 100 పడకల ఆసుపత్రి మంజూరు చేయాలని ఆకవీడు గ్రామం నుంచి గిద్దలూరు ప్రభుత్వ ఆసుపత్రి వరకు 30కిలోమీటర్లు పాదయాత్ర చేయడం, సంవత్సరం తరువాత 100 పడకల ఆసుపత్రి నిర్మాణం త్వరగా పూర్తి చేయాలని రాచర్ల ఆంజనేయ స్వామి దేవస్థానం నుండి గిద్దలూరు ప్రభుత్వ ఆసుపత్రి వరకు పలు ఆలయాల్లో ప్రత్యేక పూజలు నిర్వహించి పాదయాత్ర చేయడం, రైతులుసంతోషంగా ఉండాలని వ్యాపారస్థులకు వ్యాపారాలు బాగా జరగలి అని విద్యార్థులు ఉన్నత స్థానం చేరుకోవాలి అని రాచర్ల ఆంజనేయ దేవస్థానం నుండి నెమలి గుడ్ల రంగస్వామి దేవస్థానం వరకు పాదయాత్ర చేయడం, నిరుపేద కుటుంబాలకు నిత్యావసర వస్తువులు పంపిణీ చేయడం, 10తరగతి విద్యార్థులకు పరీక్షలో అత్యధిక మార్కులు సాధించే విధంగా అవగాహన సదస్సులు నిర్వహించడం వంటి అనేక కార్యక్రమాలునిర్వహించారు.ఈ సందర్భంగా మాగులూరి శ్రీకాంత్ వారికి కృతజ్ఞతలు తెలియజేశారు.




అగ్ని దిన పత్రికలో మీ ఇష్టమైన వారికి జన్మదిన శుభాకాంక్షలు తెలపండి
కేవలం 499/- మాత్రమే only soft copy

# పేదలు సంతోషంగా ఉండాలంటే జగనే రావాలి





**- మున్సిపల్ శాఖ మంత్రి డాక్టర్ ఆదిమూలపు**

అగ్ని న్యూస్,పెద్దారవీడు: పేదవాడు సంతోషంగా ఉండాలంటే ముఖ్యమంత్రిగా వైఎస్ జగన్మోహన్ రెడ్డి ఉండాలని రాష్ట్ర మున్సిపల్ శాఖ మంత్రి డాక్టర్ ఆదిమూలపు సురేష్ స్పష్టం చేశారు. పెద్దారవీడు మండలం దేవరాజు గట్టు గ్రామంలో సోమవారం ఉదయం ఎపికి జగనే ఎందుకు కావాలంటే(వై ఏపీ నీడ్స్ జగన్) కార్యక్రమంపై నిర్వహించిన అవగాహన సదస్సుల్లో మంత్రి సురేష్ ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. ముందుగా ప్రజా సంకల్ప యాత్ర ప్రారంభించి 6 సంవత్సరాలు పూర్తి చేసిన సందర్భంగా కేక్ కట్ చేశారు. ఆయా సదస్సుల్లో మంత్రి మాట్లాడుతూ.. సంక్షేమ పథకాలు ప్రతి పేదవానికి అందిస్తూ వారి కొనుగోలు శక్తిని పెంచి, ఆర్థికంగా అభివృద్ధి చెందేలా సీఎం వైఎస్ జగన్ కృషి చేస్తున్నారని కొనియాడారు. సంక్షేమ పాలన నచ్చితేనే తనకు ఓటు వేయాలని చెప్పిన దమ్మున్న ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్రెడ్డి అని కొనియాడారు. టీడీపీ పాలపొంగు లాంటిదని ఎద్దేవా చేశారు. ఆ పార్టీ గురించి పట్టించుకోవాల్సిన అవసరం లేదన్నారు. టీడీ పీకి అనుకూలంగా ఉన్న పచ్చ పత్రికలు,చానల్స్ టీడీపీ పాలనలో అవినీతి జరిగినా అంతా బాగుందని ప్రచారం చేశాయన్నారు. చివరికి మరుగుదొడ్ల బిల్లులు కూడా టీడీపీ నాయకులు దిగమింగారని ఆరోపించారు. నీరు - చెట్టు, నెట్, స్కిల్ డెవలప్మెంట్, మరుగుదొడ్లు ఫైబర్ ఇలా అన్ని పథకాల ద్వారా ప్రజల సొమ్ము దోచుకుని దాచుకున్నారని ధ్వజమెత్తారు. టీడీపీ పాలనలో అభివృద్ధి రాజమౌళి సినిమా షా, షూటింగ్ లాంటిదేనని, దానిని పచ్చపత్రికలు ఓ అద్భుతంలా ప్రచారం చేశాయని ఎండగట్టారు. వైఎస్ జగన్మోహన్రెడ్డి ఎంత అభివృద్ధి చేసినా, సంక్షేమ పథకాలు అందిస్తున్నా టీడీపీ,పవన్ వంటి నేతలు బురదజల్లడమే పనిగా పెట్టుకున్నారని, మనం ప్రజల్లోకి వెళ్లి టీడీపీ,వైఎస్సార్ సీపీ ప్రభుత్వాల పాలనలో తేడాను తెలియజేయాల్సిన అవసరం ఉందన్నారు. ఈనెల 9వ తేదీ నుంచి అన్ని సచివాలయాల్లో ఈ కార్యక్రమం ప్రారంభమవుతుందని తప్పనిసరిగా అధికారులు ,గ్రామ వాలంటీర్లు,గ్రామ సచివాలయ కన్వీనర్లు, గృహసారథులు, నాయకులు పాల్గొనాలని సూచించారు. కార్యక్రమంలో, పార్టీ మండల అధ్యక్షుడు పాలిరెడ్డి కృష్ణారెడ్డి, జెడ్పిటిసి ఏరువ చలమారెడ్డి, ఎంపీపీ బెజవాడ పెద్ద గురవయ్య, వైస్ ఎంపీపీ గుండా రెడ్డి వెంకటేశ్వర్లు రెడ్డి,,సర్పంచ్ లు అవులయ్య యాదవ్,రమేష్,శివ కృష్ణ రెడ్డి,రామాంజనేయ రెడ్డి,ఆదినారాయణ యాదవ్,నాగరాజు, ముల వెంకట రమణ రెడ్డి,సుబ్బయ్య,వెంకటరెడ్డి,ఎంపీటీసీ సభ్యులు పకిరయ్య,గోపాల్ రెడ్డి,వైసీపీనాయకులు దుగ్గెంపుడి కొండ రెడ్డి, వల్లెల ఈశ్వర్ రెడ్డి,దుద్దెల వెంకట రెడ్డి,నరాల రామచంద్ర యాదవ్,వజ్రాల ఆది రెడ్డి,బొట్టు కోటిరెడ్డి, బొచ్చు వెంకటేశ్వర్లు రెడ్డి,సోషల్ మీడియా కన్వీనర్లు ఒద్దుల లక్ష్మి రెడ్డి,శౌంతి నాగార్జున రెడ్డి, సచివాలయ కన్వీనర్లు, గృహ సారథులు పాల్గొన్నారు.




Printed, Published & Owned by K.V.RAMANA RAO, APTEL 0548/01/1997 SV Printers - Markapur.(K.Rama Krishna- 9441533080/ 8309890844)




# పంట నష్ట పరిహారం వెంటనే చెల్లించాలి

## - టీడీపీ ఇంచార్జ్ ముత్తుముల



అగ్ని న్యూస్,గిద్దలూరు: నియోజకవర్గంలో సరైన వర్షాలు లేక పోవడంతో నియోజవర్గంలోని ఆరు మండలాల్లోని రైతులు తమ పంటలను వేల ఎకరాల్లో నష్టపోయారని గిద్దలూరు టీడీపీ ఇంచార్జ్ ముత్తుముల అశోక్ రెడ్డి ఆవేదన వ్యక్తం చేశారు. దేశానికి వెన్నుముక అయిన రైతు కష్టాల్లో ఉంటే అధికార వైసీపీ ప్రభుత్వం మొద్దునిద్ర పోతుందని, రైతుల పేరు చెప్పుకొని అధికారంలోకి వచ్చిన జగన్ రెడ్డి, కష్టాల్లో ఉన్న రైతన్నలను ఆదుకోవాల్సిన బాధ్యత లేదా అని ప్రశ్నించారు.గిద్దలూరు నియోజకవర్గంలో పత్తి పంట 11500 ఎకరాలు, కంది 9520 ఎకరాలు, ఆముదాలు 2340 ఎకరాలు, ఎండుమిర్చి 4320 ఎకరాలు, ఉలువలు 130 ఎకరాలు, నువ్వులు 240 ఎకరాలు, మినుములు 1495 ఎకరాలు, పోగాకు 1190 ఎకరాలు, జొన్న 2090 ఎకరాలు, అలసందలు 200 ఎకరాలు, మొక్కజొన్న 3700 ఎకరాలు, రాగి 200 ఎకరాలు, మొత్తం నియోజకవర్గ వ్యాప్తంగా రైతులకు 36925 ఎకరాల పంట నష్టం జరిగిందన్నారు. వైసీపీ ప్రభుత్వం స్పందించి పంట నష్ట పోయిన రైతులకు వెంటనే నష్ట పరిహారం చెల్లించాలని, అదే విధంగా గిద్దలూరు నియోజకవర్గంలోని ఆరు మండలాల్లో వర్షాభావం లేక కరువు తాండవిస్తుందని, గిద్దలూరు, అర్ధవీడు, కంభం,బెస్తవారిపేట,కొమరోలు, రాచర్ల మండలాలను కరువు ప్రాంతాలుగా ప్రకటించాలని ఆయన డిమాండ్ చేశారు.

Printed, Published & Owned by K.V.RAMANA RAO, APTEL 0548/01/1997 SV Printers - Markapur.(K.Rama Krishna- 9441533080/ 8309890844)



## వైయస్సార్ కాంగ్రెసు పార్టీ మార్కాపురంలో నిర్వహించిన

# సామాజిక సాధికార బస్సు యాత్ర దృశ్యాలు....























Printed, Published & Owned by K.V.RAMANA RAO, APTEL 0548/01/1997 SV Printers - Markapur.(K.Rama Krishna- 9441533080/ 8309890844)